విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, ఏప్రిల్ 2023

సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- నంద్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం
- ఎమ్మెల్యేలు కాటసాని, శిల్పా రవి, ఆర్థర్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటయింది. నంద్యాలలో నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే తాము సహకారం అందిస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి హామీ ఇచ్చారు. నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో బుధవారం ఏపీడబ్ల్యూజే నూతన జిల్లా కమిటీ మహాసభ జరిగింది.మొట్ట మొదటి మహాసభ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రముఖమైనదని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తూ పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్న అనేకమంది పేదరికము, సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా జర్నలిస్టు గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నప్పటికీ ఆలస్యం అవుతుందని తెలిపారు. జర్నలిస్టులు యూనియన్లు కోరిక మేరకు నంద్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అలాగే జర్నలిస్టులకు నూతన గృహాలు, అక్కడేషన్లు తదితర వసతులు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి సహకరిస్తామని తెలిపారు. తదనంతరం ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు నాయకులు ముఖ్య అతిథులను దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

జిల్లా నూతన కమిటీ : ఏపీయుడబ్లుజె జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కనకరాజు, జిల్లా అధ్యక్షునిగా లక్ష్మీ నరసింహ (మధుబాబు), జిల్లా కార్యదర్శి ఉస్మాన్‌బాష, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయి వర్మ, ఉపాధ్యక్షులుగా సాక్షి మద్దిలేటి, ఆత్మకూరు శ్యామ్, బనగానపల్లె రామదాసు, మల్లికార్జున (జ్యోతి),సహాయ కార్యదర్శిగా డోన్ రమణ, నందికొట్కూరు రామాంజనేయులు, నంద్యాల పల్లెవెలుగు జావీద్, కోశాధికారిగా ఆళ్లగడ్డ 10టీవీ మద్దిలేటి, కార్యవర్గసభ్యులుగా బాలు, మహేష్, ఆత్మకూరు రవికుమార్, నందికొట్కూరు పరమేష్, మహానంది (ఆంధ్రజ్యోతి) బాలకృష్ణ, పాణ్యం శ్రీనివాసులు, బేతంచెర్ల నారాయణ, వెలుగోడు రఘురామయ్య, నంద్యాల మహబూబ్ బాషా (సూర్య), కోయిలకుంట్ల శ్రీనివాసులు, శ్రీశైలం విజయ్, కొలిమిగుండ్ల శేఖర్ రెడ్డి, నంద్యాల నాగమణి, ఆళ్లగడ్డ బ్రహ్మాం, బండిఆత్మకూరు ఇస్మాయిల్ లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.

కన్న బంధం మూగబోయింది

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణంలో ఆడ శిశువు లభ్యం కావడంతో కలకలం రేపుతోంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం తెల్లవారు జామున ఒక జంట నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్ పై వచ్చి శిశువును వదిలి వెళ్లినట్లు సీసీ ఫుటేజ్‌లో లభ్యమైనట్లు సమాచారం. స్థానిక ఆసుపత్రి సిబ్బంది వెంటనే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఐసిడిఎస్, సిడిపిఓ ఉమా మహేశ్వరమ్మ తమ సిబ్బందితో వచ్చి శిశువును స్వాధీనం చేసుకున్నారు. ఆ ముక్కు పచ్చలారని శిశువుకు వైద్యులు చరణరాజ్, వెంకటేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తల్లి కాఠిన్యం ముందు, నవ మాసాలు మోసిన కన్న పేగు బంధం మూగబోయింది. ముక్కుపచ్చలారని శిశువు కల్మషం లేని తల్లి ప్రేమకు నోచుకోలేక, తల్లి పాల కోసం శిశువు కేకలు పెడుతుంటే, సమాజమే మాన వత్వం చూపుతున్న, ఆ తల్లి ప్రేమకు కల్మ షం సోకడం, మాతృత్వానికే మాయని మచ్చ. ఇక బాలల సంరక్షణ అధికారులు అక్కున చేర్చుకొని, శిశువు తీసుకెళ్లారు. అయితే తల్లి మాతృత్వం మంటగలిచినా ఆ అందమైన శిశువును పెంచుకునేందుకు ఎంతో మంది పిల్లలు లేని దంపతులు ముందుకు రావడం మాతృత్వ ప్రేమకు మరో నిదర్శనం.

నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నికలో రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆత్మకూరు నుంచి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా టీవీ.5 చంద్రయ్య నియామకం ప్రింట్ మీడియాలో జిల్లా సహాయక కార్యవర్గ సభ్యులుగా ఆత్మకూరు ఆంధ్రప్రభ విలేకరి రవికుమార్ , విశాలాంధ్ర రిపోర్టర్ నరేష్ రెడ్డి,పల్లె వెలుగు రిపోర్టర్ వాహిద్, సూర్య విలేఖరి శ్యామ్ ఉపాధ్యక్షులుగా నియమించారు. వెంకటరమణ, శ్రీనివాసులు, శివ, పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అరుదైన చికిత్స

విశాలాంధ్ర - డోన్ రూరల్ : డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన చికిత్స చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్ తెలిపారు.ప్యాపిలి మండలము హుసేనాపురం గ్రామనికి చెందిన భాగ్యమ్మ అనే మహిళకు ప్రమాదవశాత్తు చేతి వేళ్ళ నరాలు తెగి పోగా వాటిని సరిచేసి ఆపరేషన్ చేసినట్లు ఆర్థోపెడిక్ వైద్యులు సయ్యద్ అహ్మద్ గౌస్ పీర్ తెలిపారు. మొదటి సారిగా ఇలాంటి అరుదైన వైద్యం చేసినట్టు వైద్యులు తెలిపారు.అరుదైన వైద్యం అవసరమయిన వారికి వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆపరేషన్లు పొందవచ్చునని తెలిపారు. రాంబాబు, తాజ్మల్లా,రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించాలని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రకళ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ పట్టణ పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన 18 సంవత్సరాల లోపు ఉన్న అనాధ పిల్లలకు ప్రభుత్వం అందించే 4 వేల రూపాయలను పిల్లలకు, లేదా వారి సంరక్షకుల ఖాతాలోకి జమ చేసేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15కు గడువు ముగుస్తుండడంతో పిల్లల సంరక్షకులుఆందోళన చెందుతున్నారన్నారు. పూర్తిస్థాయి దరఖాస్తును సంబంధిత అధికారులకు అందించుటకు కనీసం ఈనెల ఆఖరు వరకైనా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని ఆమె తెలిపారు.అర్హులైన అనాధ పిల్లలకు సహాయం అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనివిజ్ఞప్తి చేశారు. ఆధార్ నందు స్కూల్ రికార్డులలో నమోదైన వివరాలు సరి చేసుకొనుటకు అంత సమయం అవసరమని గడువు పొడిగించాలని కోరారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, స్వామి వివేకానందల స్ఫూర్తితో భారతదేశంలో 5000 పాఠశాలలకు డిజిటల్ తరగతి గదులు, ల్యాబ్‌లు, మౌళిక వసతులను కల్పించినట్లు ఆదామా కంపెనీ సీఈవో సహిన్ ఒజ్కన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, బోడెమ్మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదామా కంపెనీ అందజేసిన రూ.30 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఆదామా ఆర్గనైజర్ మయూర్ పట్నాలలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆంగ్ల విద్యతో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ నంద్యాల, బనగానపల్లె, ఉయ్యాలవాడ మండలాల్లో 10 మినరల్ వాటర్ ప్లాంట్లు, డిజిటల్ క్లాస్ రూమ్ లు, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఆదామా కంపెనీ ముందుకు వచ్చి రూ.1.05 కోట్లు వ్యయం చేసిందన్నారు. అనంతరం ఆదామా సీఈవో, ఆర్గనైజర్ లను మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుద్దా చంద్రమోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వెంకట శకుంతల, ప్రిన్సిపాల్ నూర్జహాన్, అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆదామా ఆర్గనైజర్లు సతీష్ కుమార్, విజయమ్మ, అనురాధపుల్ల, రవి శంకర్ రెడ్డి, రైతు సలహా మండలి చైర్మన్ పోచ రాధాకృష్ణారెడ్డి, ఖాతా దస్తగిరిరెడ్డిలు పాల్గొన్నారు.

లాభసాటిగా నిమ్మ

- భారీగా పెరిగిన ధరలు
- రూ.5వేలకు పెరిగే అవకాశం
- వేసవి కావడంతో డిమాండ్

విశాలాంధ్ర - చాగలమర్రి : వేసవిలో నిమ్మకాయలకు డిమాండ్ ఉంటుంది. ప్రజలు నిమ్మరసం ఇష్టంగా తాగుతారు. షర్బత్,మజ్జిగలో ఎక్కువగా వాడుతారు. నిమ్మలో సి. విటమిన్ ఎక్కువగా ఉండటంతో వినియోగం కూడా ఎక్కువే. దీంతో ప్రస్తుతం 40కిలోల నిమ్మకాయల బస్తా రూ.3వేలు పలుకుతోంది. ఇది రూ.5వేల వరకు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. ధరలు భాగా పెరిగే అవకాశం ఉన్నా చెట్లకు కాయలు లేవని రైతులు అంటున్నారు. నంద్యాల జిల్లాలో 587 హెక్టార్లలో నిమ్మ సాగు చేశారు. ఆళ్లగడ్డ మండలంలో 1200 ఎకరాలు, చాగల మర్రి మండలంలో 130 ఎకరాలు, రుద్రవరంలో 20 ఎకరాలు, శిరివెళ్లలో 3 ఎకరాలు, దొర్నిపాడులో 3 ఎకరాల్లో నిమ్మసాగు చేశారు. ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టి నిమ్మ తోటలను సాగు చేస్తున్నారు. కరోనా సమయంలో నిమ్మ తోటలు సాగు కాలేదు. ప్రస్తుతం బోరు బావుల వద్ద మాత్రమే రైతులు సాగుచేస్తున్నారు. గత ఏడాది వరకు నిమ్మకాయలను వ్యాపారులు ప్రతి రోజూ 200 బస్తాలను కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కడప, అనంత పురం, చిత్తూరు తదితర నగరాలకు ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం దిగుబడి తగ్గిపోవడంతో రోజుకు కేవలం 30 బస్తాలు మాత్రమే వస్తున్నాయి. ధరలు ఉన్నా కాయలు లేవని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో రూ.250 నుంచి రూ.300 మాత్రమే ఉన్న ధరలు ఈనెలలో అమాంతంగా పెరిగాయి. ధరలు పెరగడంతో ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కొందరు వ్యాపారులైతే పొలాలను కౌలుకు తీసుకున్నారు. నెల క్రితం ధర లేక డీలా వద్ద నిమ్మ రైతులు ఇప్పుడు కాలం కలిసొచ్చిందని ఉన్న కాయలను కోసి విక్రయిస్తున్నారు. రెండు కాయలు రూ 10...గ్రామాలలో చిరు వ్యాపారులు రెండు నిమ్మకాయలను పది రూపాయలు వరకు విక్రయిస్తున్నారు. తోటల వద్దకు వెళ్ళి రైతుల దగ్గర కొని విక్రయిస్తున్నారు. రంజాన్ మాసం కావడం వల్ల కూడా ధరలు పెరిగాయని అంటున్నారు.

ధరలు పెరగడం ఆనందదాయకం : నరసింహుడు, రైతు, మల్లేవేముల

4 ఎకరాల్లో నిమ్మ సాగు చేశా. ధరలు పెరగడం వల్ల ఊరట లభించింది. తోటను రూ.2.50 లక్షలకు కౌలుకు ఇచ్చాను. మంచి ఆదాయం రావడంతో ఆనందంగా ఉంది.

మార్కెట్ సౌకర్యం కల్పించాలి : జయరామిరెడ్డి, రైతు, చక్రవర్తులపల్లె

నిమ్మకు మార్కెట్ లేకపోవడంతో ఒక్కోసారి వ్యాపారులు చెప్పిన ధరకే విక్రయించాల్సి వస్తోంది. రైతుల కంటే వ్యాపారులకే అధిక లాభాలు వస్తున్నాయి. నిమ్మకాయలను విక్రయించేందుకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి.

నాడు నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల పరిధిలోని నెహ్రూ నగర్, లక్ష్మాపురం, ప్రాత కోట, గ్రామాలలోని పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకమును, పాఠశాలలో నిర్వహించిన నాడు నేడు పనులను జిల్లా కో-ఆపరేటివ్ ప్రత్యేక అధికారిని, విజయ్ కుమారి ,బుధవారము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మధ్యాహ్న భోజన పథకము పరిశీలించి భోజనము మెనూ ప్రకారం నిర్వహించలేదని, భోజనము రుచిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి వెంటనే నోటీసును ఇవ్వాలని ఆమె అధికారులను ఆదేశించారు. హౌసింగ్ పథకంపై గృహ నిర్మాణ లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి వారి ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ,మండల విద్యాశాఖ అధికారి సుభాన్ భాష, మండల హౌసింగ్ ఏఈ జ్యోతి, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతర

విశాలాంధ్ర - బనగాన పల్లి : మండల పరిధిలోని అప్పులాపురం గ్రామంలో పెద్దమ్మ జాతర గ్రామ ప్రజలు, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లికి బోనాలు, జంతు బలి సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బరాయుడు, ఎస్సై రామానుజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నా రు. మండలంలోని మద్దూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందు తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు వలంటీర్లకు దరఖాస్తులు అందజేయాలని సూచిం చారు.గ్రామాలలో ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఇఎంపిపి వీరభద్రుడు,వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,ఎంపిటీసిలు బేబమ్మ,పత్తి నారాయణ,నరసింహులు, వైసీపీ నాయకులు సాల్మన్,గణేష్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు,షరీప్,ఓబులేసు,శేషురమేష్,తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడీఓ భాగ్యలక్ష్మి,ఏఓ రంగనేతాజి,ఏఈలు జగ్గయ్య,షఫివుల్లా,ఏపిఓ నిర్మల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,పంచాయితీ కార్యదర్శి స్వర్ణకుమార్,విఆర్ఓ వెంకటరామిరెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఆత్మకూరు ప్రాంతంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శీలం శేషు, జవహర్ నాయక్, చెన్నయ్య లు తెలిపారు. ఇందులో భాగంగా యువత కు రాజ్యాంగంపై అవగాహన, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తామని వారు తెలిపారు.

ఓర్వలేక టీడీపీ అసత్య ఆరోపణలు

విశాలాంధ్ర - చాగలమర్రి : వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజలను పక్కదోవ పట్టించేలా టీడీపీ నాయకులు పగటి వేషగాళ్లలా వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 3వ విడత ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంగుల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మండలానికి సంబంధించి 318 గ్రూపులకు రూ.1.63 కోట్ల చెక్కును బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఏ చిన్న పథకం లబ్ధిచేకూరాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగే దుస్థితి ఉండేదన్నారు. కాని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాకే నగదు జమచేయడం జరుగుతుందని వివరించారు. మాభవిష్యత్తు నువ్వే జగనన్న స్టిక్కర్లను ప్రజలకు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై నమ్మకం ఉందని అడిగి తెలుసుకున్న తరువాతే స్టిక్కర్లు కరిపిస్తున్నామన్నారు. టీడీపీ కి ఓటు వేస్తారన్న నమ్మకం నాయకులకు ఉంటే ప్రజల వద్దకు వెళ్ళి అడిగి వాళ్ల స్టిక్కర్లు అంటించవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. అనంతరం జగన్ చిత్రపటానికి పొదుపు మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తులసమ్మ,, రాష్ట్ర ఆయిల్ఫెడరేషన్ చైర్మన్ గౌసియాబేగం, రాష్ట్ర మహిళా ఆర్థిక సాధికారిక సంస్థ డైరెక్టరు శ్రీవిద్య, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జడ్పీటీసీ లక్ష్మిదేవి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గంధం రాఘవరెడ్డి,వైస్ ఎంపీపీలు రఫి, ఆశీర్వాదమ్మ, వైసిపి మైనార్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబులాల్ , మండల కన్వీనర్ కుమార్రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపిటీసిలు పత్తి నారాయణ,లక్ష్మిరెడ్డి, వెంకటలక్ష్మి,ఫయాజ్, తహసీల్దారు విజయకుమార్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పశుసంవర్ధక సహాయ సంచాలకులు వరప్రసాదు, ఐకేపీ ఏసీ దానం, ఏపీఎం నాగమ్మ,వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు,పొదుపు లక్ష్మి మహిళలు, పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పగిడ్యాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14 నుండి మే 14 వరకు జరిగే పాదయాత్రను అన్ని రంగాల్లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ పగిడ్యాల మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ బుధవార పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానా లకు నిరసనగా పాదయాత్ర కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. హక్కులు కాల రాయడంలో బిజెపి, వైసిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుకు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున కార్మికులు కదిలి రావాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి మోడీ హటావో, దేశ్ కి బచావో, నినాదంతో ముందుకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు.

యువ గళం పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టత్మకంగా చేపట్టిన "యువ గళం "పాదయాత్ర ఉదయం 9గంటలకు అనంతపురం జిల్లా నుండి ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లా డోన్ నియోజవర్గం, ప్యాపిలి మండలం డి రంగాపురం గ్రామానికి ప్రవేశిస్తున్నందున,అక్కడ ఏర్పాట్లను మరియు రిసీవింగ్ పాయింట్ ప్రాంగణాన్ని పరిశీలించిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి,నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి మరియు డోన్ నియోజకర్గ టీడీపీ ఇంచార్జి ధర్మవరం సుబ్బా రెడ్డి, గౌరైల పెంపకం రాష్ట్ర చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు చేపల రఫిక్, తబ్రేష్, అహ్మద్ రసూల్, టౌన్ అధ్యక్షుడు ఎస్ఎస్ సయ్యదీమీరు, వరాల మాలిక్, జేసీఎస్ టౌన్ ఇంచార్జ్ సుల్తాన్, కన్వీనర్లు, గృహ శారదులు పాల్గొన్నారు.

16వ వార్డులో...: శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మా నమ్మకం నువ్వేజగనన్న కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. వార్డు కౌన్సిలర్ విజయ్ చౌదరి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాద్ అలీ, సచివాలయ కన్వీనర్లు నాగరాజు, డీలర్ రమణ, గృహసారథులు సుబ్బరాయుడు, జలంధర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, ఏప్రిల్ 2023

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణంలో ఉన్న ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా 2023విద్య సంవత్సరం ప్రారంభం కాక ముందే అక్రమ అడ్మిషన్లతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడి చేస్తున్నారని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, తాలూకా సహాయ కార్యదర్శి ఖాదర్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న శ్రీచైతన్య, నారాయణ,భాష్యం, మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్, గుడ్ షెఫర్డ్,గుడ్ బేస్, లాంటి ప్రైవేట్ కార్పెట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా అక్షరాలపై లక్షలు వ్యాపారం చేస్తున్నారని వారు తెలిపారు. 2023 విద్యా సంస్థలం ప్రారంభం కాకముందే మా స్కూల్లో అడ్మిషన్లు క్లోజ్ అని చెప్పుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమ అడ్మిషన్ల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ఇందుకు సంబంధించిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం నిబంధనల పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోలేకపోగా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే ముడుపులకు అమ్ముడు పోతున్నారని, పైగా మాచాని సోమప్ప స్కూల్లో ఒక కులానికి మొదట ప్రాధాన్యత ఇచ్చి అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసింహులు,సమీర్, సురేష్, పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర-కోసిగి : రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని మంత్రాలయం తాలూకా సీపీఐ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయం ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సర్వే చేయడంలో రెవెన్యూ సిబ్బంది కాలయాపన చేస్తున్నారన్నారు. సర్వే అయిపోయిన గ్రామాల్లో ఇంత వరకు భూ హక్కు పత్రాలు ఇవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయం, రెవెన్యూ సిబ్బంది మధ్య సఖ్యత లేకపోవడంతో రైతులు సమస్యలు పరిష్కారం కాక కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలు పరిష్కారం కాక కోర్ట్‌ల చుట్టూ తిరుగుతూ లక్షలాది రూపా యలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరిం చాలన్నారు. మండల రైతు సంఘం అధ్యక్షులు గోపాల్, రైతు సంఘం నాయకులు మూకప్ప,సిద్ధప్ప, బసన్న,రవి,ఆనంద్,వలి సాబ్ పాల్గొన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అమలు, స్పందనలో వచ్చే రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని జాయిం ట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉదయం 10గంటలకు జాయింట్ కలెక్టర్‌గా నారపురెడ్డి మౌర్య బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో జాయింట్ కలెక్టర్ (హౌసింగ్)గా పని చేసిన అనుభవం ఉండడం వల్ల జిల్లాలో ఉన్న సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కూడా కొంతకాలం పని చేశానని, మెటర్నిటీ లీవ్‌లో వెళ్ళడం జరిగిందన్నారు. మే 12వరకు సెలవు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా ఉత్తర్వులు ఇచ్చినందున విధులకు హాజరు కావడం జరిగిందన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అమలు, స్పందనలో వచ్చే రెవెన్యూ సమస్యలు, ఆర్‌వోఆర్ కేసులపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ప్రజలకు అందు బాటులో ఉంటానని, పిటిష నర్‌లు తమ సమస్యలు తెలుపుకో వచ్చని ఆమె సూచించారు. పదవీ బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం నూతన జాయింట్ కలెక్టర్‌కు డిఆర్వో నాగేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు పూల గుచ్చాలతోఘనంగా స్వాగతం పలికారు.

రాజకీయంగా ఒత్తిడి చేయలేదు : జేసీ

కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా పోస్టింగ్ అంశంలో తాను రాజకీయ ఒత్తిడి చేసినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త వాస్తవం కాదని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. వాస్తవంగా తనకు మే 12వరకు మెటర్నిటీ లీవ్ ఉందని,అయినా ప్రభుత్వం తిరుపతి మునిసిపల్ కమిష నర్‌గా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల అక్కడకు వెళ్ళాలనుకున్నా నని, అయితే మళ్లీ ప్రభుత్వం కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సెలవు రద్దు చేసుకుని కర్నూలులో జాయిన్ అయ్యానని, ఐఏఎస్ అధికారిగా ప్రభుత్వం ఎక్కడకు ఉత్తర్వులు ఇచ్చినా వెళ్లాల్సిన బాధ్యత నాపై ఉంటుందని ఆమె వివరణ ఇచ్చారు.

భూ కబ్జాదారుల నుండి కాపాడండి

విశాలాంధ్ర - మంత్రాలయం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక విద్య నగర్ పరమన్ దొడ్డి విలేజ్ ఉన్నటువంటి ఎస్ఎంకెవి పాఠశాల ఆవరణ నందు విద్యార్థిని విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి పాఠశాలకు సంబంధించి సర్వే నెంబర్48/1లో గల ఐదు ఎకరాల 55 సెంట్లు స్థలం హైస్కూల్ కేటాయించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటిదాకా ఎంతో మంది విద్యార్థులు విద్యార్థులు మంచి చదువుకొని ఎన్నో ఉద్యోగాలు చేస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరుగుతుంది కానీ కొంతమంది రియల్టర్ల కన్ను ఆ భూమిపై పడింది. రాత్రికి రాత్రి రెండు ఎకరాలు పాఠశాల స్థలాన్ని దున్ని వేయడం జరిగింది. మేము ఏఐఎస్ఎఫ్ గా ఒకటే డిమాండ్ చేస్తున్నాం పాఠశాల స్థలాన్ని ఒక సెంటు భూమి కూడా కబ్జాదారులు ఆక్రమించకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ఈ విషయం రాష్ట్ర స్థాయి విషయంగా తీసుకెళ్లి అనేక ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాము విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకై విరాళం

విశాలాంధ్ర - చిప్పగిరి : భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు కొరకు ఉమ్మడి జిల్లా పంచాయతీరాజ్ వింగ్ అండ్ జోనల్ అధ్యక్షులు, చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు విరుపాక్షి రూ .20వేలు విరాళంగా అందజేశారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఆయన స్వగృహమునందు విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండల పరిధిలోని వీరుపాపురం గ్రామం నందు భారత రాజ్యాంగ సృష్టికర్త బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహమును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకుగాను ఆ గ్రామ ప్రజలకు రూ. 20వేల విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. కత్తి రామాంజనేయులు, గుల్యం ఎల్లప్ప, మల్లికార్జున, రాజు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రధాతను దీవించండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : సంక్షేమ ప్రధాత జగన్ ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు దీవించాలని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సచివాలయం - 2 పరిధిలో సచివాలయ కన్వీనర్లు రవిచంద్రా రెడ్డి, శివరామరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారు వివరించారు. జగన్ హయాంలో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందన్నారు. కావున మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ రెడ్డి, బారుసబ్బు అనిల్, పూజారి పాల్గొన్నారు.

యాచకుడి డబ్బు వక్ఫ్ బోర్డ్ అధికారులు స్వాధీనం

విశాలాంధ్ర - హొళగుంద : మండలం పరిధిలోని ఎల్లార్తి షాషావలిశైక్షావలి దర్గాలలో గతం 30ఏళ్ల నుండి యాచకుడిగా ప్రజల నుండి డబ్బులు అడుక్కొని తింటున్న బెలగావికు చెందిన మహమ్మద్ షరీఫ్ బుధవారం రాత్రి మృతి చెందాడని వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ మొహమ్మద అజీమ్ తెలిపారు. అనారోగ్యం వల్ల మృతి చెందిన యాచకుడి వద్ద రెండు లక్షల 90వేల రూపాయలు నగదు ఉన్నాయని వాటిని వీఆర్వో ప్రహల్లాద రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజ్‌కుమార్,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి డబ్బులు స్వాధీన పరుచుకున్నామని అన్నారు. యాచకుడి వద్ద ఉన్న డబ్బులు స్వాధీన పరుచుకుని జిల్లా అధికారులకు దృష్టికి తెలుపుతానని అన్నారు. యాచకుడి డబ్బులు దర్గా అభివృద్ధికి ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఖర్చు చేస్తామని అన్నారు. దర్గా దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం మంచినీరు తదితర అభివృద్ధి పనులకు డబ్బులు వెచ్చిస్తామని అన్నారు. ఎస్ఐ అబ్దుల్ జహీర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజ కుమార్,వీఆర్వోలు ప్రహల్లాద, నాగరాజ్,వర్క్ బోర్డ్, బోర్డ్ సిబ్బంది అలీ, ఎల్లార్తిప్రజాసేవకుడుమల్లికార్జున,రాముడు,మహబూబ్ బాషా, పాల్గొన్నారు.

14 నుంచి 30 వరకు ప్రచార భేరీ

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : ప్రజలకు సుపరిపాలన అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయం లో పార్టీ, ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఓ.బి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కె. అజయ్ బాబుతో పాటు సీపీఐ పట్టణ, మండల కార్యదర్శిలు ఎస్.సుదర్శన్, బసాపురం గోపాల్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్యతరగతి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14నుండి 30వరకు సీపీఐ, సిపిఎంల ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుం దని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాని కంపెనీలకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోయినప్పటికీ జగనన్న నీవే మా నమ్మకం అనే పేరు మీద ప్రభుత్వ నిధులు వృధా చేస్తున్నా రని మండిపడ్డారు. ప్రజలపై ప్రేమ ఉంటే జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మించుకోవడానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వెంకన్న, ప్రకాష్, కల్లుబావిరాజు, హుసేని, శ్రీనివాసులు, మరాటిగేరి నాగరాజు, వై.టీ.భీమేష్ పాల్గొన్నారు.

వెల్దుర్తి : కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో 14వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పట్టణంలో జరుగు పాదయాత్రలను బహిరంగను జయప్రదం చేయాలని బుధవారం సిఐటీయు కార్యాలయంలో రెండు పార్టీల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ సిపిఐ మండల కార్యదర్శి టీ కృష్ణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్ రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శులు బాలరాజు మాధవ కృష్ణా సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి రాజు సిఐటియు నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన ఎస్పీగా కృష్ణకాంత్



విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : జి. కృష్ణ కాంత్ ఐపియస్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీకి పోలీసు అధికారులు, ఎఆర్ సిబ్బంది స్వాగతం పలికి గౌరవవందనం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ. జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారికి, రాష్ట్ర డిజిపి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామ న్నారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ స్వస్థలం అనంతరంపురం జిల్లా, గుత్తి మండలం, యస్‌యస్ పల్లె గ్రామం. పదో తరగతి వరకు అనంతపురం జిల్లా గుత్తి జడ్పీ పాఠశాలలో , గుంతకల్లులోని శంకరానంద స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, అనంతపురం పట్టణంలోని సీఎంఐ కళాశాలలో బీఎస్సీ బయో టెక్నాలజీ, హర్యానా లోని నేషనల్ డైరీ రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో ఎంఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేశామన్నారు. సివిల్స్ రాసి 2017బ్యాచ్ ఐపియస్ కు ఎంపికయి ఆంధ్ర క్యాడర్‌కు రావడం జరిగిందన్నారు. ఐపియస్ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత తూర్పు గోదావరి జిల్లాలో 9నెలల పాటు చింతూరు ఏఎస్పీగా, అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరంలో సంవత్సరం పాటు ఒయస్డీగా పని చేయడం జరిగిందన్నారు. గోదావరి మావోయిస్టు ప్రాంతాలలో 2సంవత్స రాలు పని చేయడం జరిగిందన్నారు. గంజాయి నివారణకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కర్నూలు జిల్లాలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పై మా వంతుగా సత్వర చర్యలు తీసుకుంటామన్నారు మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఇల్లిగల్ యాక్టివిటీస్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.రాయలసీమ వాసి గా కర్నూలు జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. మిడియా సహా కారం అందించాలన్నారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్,డిఎస్పీలువెంకటాద్రి, వెంకట్రామయ్య, నాగభూషణం, యుగంధర్ బాబు, వినోద్ కుమార్, కెవి మహేష్, ఇలియాజ్ భాషా, డిపిఓ ఎఓ సురేష్ బాబు, సిఐలు ఉన్నారు.

రమణీయం రథోత్సవం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని బుధవారం అశేష జనవాహిని మధ్య వైభవంగా సాగింది. ఉదయం నుంచే స్వామి వారికి పుష్పాభిషేకం, ఆకు పూజ, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అశేష జనసంద్రం మధ్యన రథోత్సవాన్ని స్థానిక తిక్కదాత దర్గా వరకు లాగారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి రథోత్సవాన్ని యధా స్థానానికి చేర్చారు. ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమానికి ఆలూరు టిడిపి మాజీ బాధ్యులు వీరభద్ర గౌడ్, వైకుంఠం మల్లికార్జున, మాజీ జడ్పిటిసి బుజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, టిడిపి సీనియర్ తాలూకా నాయకులు భీమప్ప చౌదరి, అనిల్ తదతరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వరప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లింగమయ్య స్వామి రథోత్సవం...: మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో కొలువైన లింగమయ్య స్వామి రథోత్సవాన్ని బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, వైకాపా మండల కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, గ్రామ పెద్దలు హరి సర్వోత్తమ్ రెడ్డి, ముత్యాల రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, నాగేంద్ర, నల్లన, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విద్యుత్ లైన్ మెన్ మృతి

విశాలాంధ్ర ఆలూరు : ఆస్పరి మండల పరిధిలోనే బిల్లేకల్లు గ్రామంలో విద్యుత్తు లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కంచె మహానంది(45) బుధవారం ఆలూరు ఏడీఏ కార్యాలయంలో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఆస్పరి విద్యుత్ శాఖ ఏఈ మల్లికార్జున తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. హాలిగేరా గ్రామానికి చెందిన కంచె మహానంది 2003 సంవత్సరం నుండి 2011 వరకు ఆస్పరి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేయడం జరిగిందన్నారు. 2011లో పదోన్నతుల్లో భాగంగా లైన్మెన్‌గా పదోన్నతి పొందడం జరిగిందన్నారు. ప్రస్తుతం బిల్లేకల్లు గ్రామంలో విద్యుత్తు లైన్మెన్ పనిచేస్తున్నాడని, ఈరోజు ఉదయం పనులు ముగించుకుని ఆలూరు ఏడీఏ కార్యాలయానికి పని నిమిత్తం వెళ్లడం జరిగిందన్నారు. ఏడిఏ కార్యాలయంలోనే ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో ఒక్కడే విధుల్లో ఉన్న సిబ్బంది ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని, అక్కడ పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని తెలపడంతో ఒకసారిగా సిబ్బంది శోకసముద్రంలోకి మునిగిపోయారు. లైన్ మెన్ మహానంది మరణవార్త తెలియగానే హాలిగేరలో ఉన్న బంధువులు, ఆస్పరి సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న సహొద్యోగులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. విద్యుత్ ఉద్యో గుల సంఘం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత మూడు నెలల క్రితం భార్య అరుణ అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని, మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి, తండ్రిని కోల్పోయి పిల్లలు అనాథులు అయ్యారని లైన్మెన్ మహానంది కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 14వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రవేశిస్తున్న లోకేష్ యువగలం పాదయాత్రను విజయవంతం చేసి యువత సత్తా చాటుదామని చేయాలని టిడిపి తాలూకా మాజీ బాధ్యులు వీరభద్ర గౌడ్ వైకుంఠ మల్లికార్జున మాజీ జడ్పిటిసి బొజ్జమ్మలు పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం టిడిపి యువ నాయకులు ఈరన్న స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ ఈనెల 13వ తేదీ గురువారం డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలంలోని డి.రంగాపురం నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తారు అన్నారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామం నుంచి యువత అధిక సంఖ్యలో పాదయాత్రకు తరలిరావాలని కోరారు. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చిన సీఎం జగన్మోహనరెడ్డి యువతను వంచించారన్నారు. 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చెప్పడం తథ్యమని అని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, టిడిపి సీనియర్ తాలూకా నాయకులు భీమప్ప చౌదరి, అనిల్, టిడిప నాయకులు రాము, నాగేంద్ర, తిక్కయ్య ఉత్తయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసులు నమోదు

విశాలాంధ్ర-కోసిగి : స్థానిక మూడవ వార్డ్‌లోని మారెమ్మ గుడి స్థలం విషయంలో బీ.సి,ఎస్సీ కులాల వారు ఘర్షణ పడటంతో ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఆదోని డిఎస్పి వినోద్‌కుమార్ విలేకరులకు బుధవారం తెలిపాడు. ఆయన మాట్లాడుతూ ఇరువర్గాల పెద్దలతో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. మూడవ వార్డులో ఎస్సీలకు చెందిన మారెమ్మ గుడి అక్కడే ఉండేదని, మారెమ్మ గుడి పాతది కావడంతో, వేరేచోట ఎస్సీ కులస్తులు గుడి కట్టుకున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. పాత మారెమ్మ గుడి స్థలం ఖాళీగా ఉండడంతో కొంత మంది బీ.సి సామాజిక వర్గానికి చెందినవారు మారెమ్మ గుడి స్థలంలో గుడిసెలు వేసుకున్నారనీ, వారికి రెవెన్యూ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తామన్నారు. ఇరు వర్గాలకు చెందిన బీ.సి కులస్తుల్లో ఏడుగురు మీద,ఎస్సీ కులస్తుల్లో ఏడుగురు మీద బైండోవర్ కేసులు పెట్టామన్నారు.సంఘటన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఇరువర్గాలకు సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విచారణలో తహశీల్దార్ రుద్రగౌడ్, సీఐ ఏరిషావలి, ఎస్ఐ రాజారెడ్డి లు రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, ఇరు వర్గాల పెద్దలు ఉన్నారు.

విద్యార్థులలో సేవాగుణం పెంపొందాలి

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థులలో విద్యార్థి దశలోనే సేవాగుణం పెంపందాలని జూలకల్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిల్షాద్ తెలిపారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహానికి జులకల్ ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన ఆరు, ఏడవ తరగతి విద్యార్థులు తమ సొంత ఖర్చులతో వసతి గృహానికై నాలుగు ఫ్యాన్లు ఎనిమిది దోమతెరలను బహూకరించారు. వీటిని విద్యార్థుల చేతుల మీదుగా ఎస్సీ బాలికల వసతి గృహం లోని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిల్షాద్ మాట్లాడుతూ విద్యార్థులకు తోటి వారికి సహాయం చేయాలన్న సంకల్పం చిన్నతనం నుండి అలవాటు చేయడం వల్ల వారిలో సేవాభావం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపక బృందం మరియు ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వహణ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పాఠశాల నిర్వహణ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం ను అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చిన స్టాక్ వివరాలను సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల సంఖ్యను బట్టి వారికి ఇచ్చే సరుకులు ఖచ్చితంగా ఇవ్వాలని సూచించారు. 8వ తరగతి విద్యార్థుల యొక్క బైజూస్ ట్యాబ్ వినియోగాన్ని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. 10వ తరగతి విద్యార్థులు సైన్స్ పరీక్షను జాగ్రత్తగా రాయాలని, భౌతిక శాస్త్రం కు సంబంధించిన జవాబులు, జీవశాస్త్రం కు సంబంధించిన జవాబులు వేరు వేరు బుక్ లెట్ లో రాయాలని సూచనలు ఇచ్చారు. పాఠశాల క్రీడా స్థలాన్ని వినియోగంలోకి తెచ్చుకోవాలని, అందుకు పాఠశాల గ్రాంట్ ను వినియోగించుకోవాలని తెలిపారు. నాడు నేడు అదనపు తరగతి గదులు 8 మంజూరు అయినట్లు,వాటి నిర్మాణాన్ని నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.జీసిడీఓ సునీత, ప్రత్యేక అధికారిణి చైతన్య స్రవంతి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ లక్ష్మన్న,అకౌంటెంట్ సురేష్ రెడ్డి,సిఆర్పి లక్ష్మన్న, ఐఈఆర్టి గోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మా ఇళ్ల స్థలాలు ఎక్కడో చూపించండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : గోశాల పేరుతో ఒక ప్రభుద్దుడు ఏకంగా జగనన్న కాలనీ లబ్ధిదారులకు కేటాయించిన ఇంటి స్థలాలనే కబ్జా చేశాడు. స్థలం తనది అని ఇక్కడ ఇంటి నిర్మాణాలు చేపట్టకుండా అడ్డు పడుతూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీనితో దాదాపు 20 మంది జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టలేక పోతున్నారు. ఇంటి నిర్మాణానికి ఇంటి పునాదులు తీసుకోవాలని వెళ్లిన లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తూ అడ్డుకుంటున్నా సంఘటన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో బుధవారం వెలుగు లోకి వచ్చింది.గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాసులు గోశాల పేరుతో ప్రభుత్వం జగనన్న కాలనీకి లబ్ధిదారులకు కేటాయించిన 1.50 ఎకరా స్థలాన్ని కబ్జా చేశాడు. తమకు కేటాయించిన ఇంటి స్థలాలు కబ్జా కు గురికావడంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారు. తమకు ఇంటి స్థలాలు చూపించాలని అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు.ఆవుల శ్రీనివాసులు నుంచి తమ స్థలాలను ఇప్పించాలని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. బిజినవేముల గ్రామ సర్వే నెంబర్ 410లో ప్రభుత్వం జగనన్న కాలనీలో 154 మందికి ఇంటి స్థలం కేటాయించి లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారు. దాదాపు 80 మంది ఇంటి నిర్మాణాలు చేపట్టారు. కొందరివి పునాదుల దశలో ఉండగా 20మందికి ఇంటి స్థలం ఎక్కడో కూడా అధికారులు చూపలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో ఆవుల శ్రీను అను వ్యక్తి అక్రమంగా అక్రమించుకున్నారని పశువుల కోసం గడ్డివాము వేసుకు న్నారన్నారు. అధికారులు స్పందించి అతనిపైన చర్యలు తీసుకోవాలని, జగనన్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. శ్రీరాములు, , అంకాలమ్మ,రాజేశ్వరి, అలియా ఖతున్ , పాతిమ ,పార్వతమ్మ వెంకటలక్ష్మమ్మ, పేదలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.